శ్రీరస్తు　　　　శుభమస్తు　　　　అవిఘ్నమస్తు

# బ్రాహ్మణ సేవా సంఘము

(రిజిష్టరు నెం.48/97)　　www.bssata.org

డోర్ నెం. 26-32-35, 6వ లైను, ఆనందతీర్థ అగ్రహారం, గుంటూరు - 522 004.

e-mail : brahmanaseva.ata97@gmail.com



| అధ్యక్షులు | కార్యనిర్వాహక అధ్యక్షులు | గౌరవ అధ్యక్షులు | కార్యదర్శి | కోశాధికారి |
|---|---|---|---|---|
| శ్రీ వల్లూరి సూర్యనారాయణమూర్తి | శ్రీ దెందుకూరి నారాయణమూర్తి | శ్రీ వంకమామిడి వేంకట్రామయ్య | శ్రీ పి.వి. సత్యనారాయణ | శ్రీ యస్.వి. రమణ |
| సెల్ : 9849019431 | సెల్ : 9849311140 | సెల్ : 9866337559 | సెల్ : 7893961234 | సెల్ : 9290515564 |



## శ్రీ విద్యానిధి కొరకు విన్నపము

ఆర్యా !

అనాదిగా అంటే వేదకాలం నుండి బ్రాహ్మణులు విద్యను నమ్ముకుని, విద్యను అభ్యసించటమే కాకుండా గురుకులాలు నిర్వహిస్తూ ఏ మాత్రము ఆర్థిక లాభాన్ని ఆశించకుండా విద్యను శిష్యులకు అందించేవారు. ఆ విధముగా విద్యా వ్యాప్తికి తోడ్పడేవారు. కానీ రాను రాను విద్య ఒక వ్యాపార వస్తువుగా తయారై విద్యాభ్యాసము పూర్తిగా డబ్బుతో ముడిపడిపోయింది. సమాజములో వచ్చిన మార్పులపట్ల విద్యను కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వాలు సమాజములో బలహీన వర్గాల ఉన్నతి అంటూ రకరకాల స్కాలర్షిప్పులు, ప్రతిభ లేకున్నా కులాల ప్రాతిపదికన పంచి పెడుతున్నారు. కానీ ఏ ప్రభుత్వమూ కూడ ఆర్థికంగా చదువుకొనే స్తోమత లేని బ్రాహ్మణులకు మాత్రం ఏ విధమైన ఆర్థిక సహాయము చేయటము లేదు. అందుచేత విద్యను నమ్ముకున్న బ్రాహ్మణులు సమాజములో వెనకబడిపోతున్నారు. ఎందుకంటే నేటి సమాజములో విద్యను మించిన ఆయుధము లేదు. తెలివితేటలున్నప్పటికీ ఆర్థిక స్తోమత లేకపోవటం, ప్రభుత్వ పథకాలు అందకపోవటము వల్ల బ్రాహ్మణులు విద్యను కొనసాగించలేక అనేక మంది ఉద్యోగ అవకాశాలను కోల్పోతున్నారు. ఈ దుర్దశ నివారణ కొరకు మనవంతు కృషి చేయాలనే ఒక సత్సంకల్పంతో మరియు నేటి పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, **ఆనందతీర్థ అగ్రహారం (ఏ.టి. అగ్రహారం) బ్రాహ్మణ సేవా సంఘము, గుంటూరు వారు** ఆర్థిక పరిపుష్టి లేని ప్రతిభావంతులైన బ్రాహ్మణ విద్యార్థిని/విద్యార్థులకు వృత్తి విద్యా కోర్సులను కొనసాగించటానికి, దాతల సహకారముతో **"శ్రీ విద్యా నిధి"** అనే పథకాన్ని ప్రారంభించినారు. ఈ పథకం ద్వారా దాతల నుండి విరాళముల రూపంలో సేకరించిన ధనముతో ప్రతి ఏడాది అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేసి వారి చదువును కొనసాగించటానికి ఆర్థిక సహాయము చేయాలని సంకల్పించినాము. కావున బ్రాహ్మణ బంధువులు ఈ పథకానికి ఆర్థిక సహాయ సహకారాలు అందిస్తారని ఆశిస్తున్నాము. ఆసక్తి కలిగిన దాతలు ఎవరైన విద్యార్థి/ని స్పాన్సర్ చేయవచ్చు. ఈ పథకం క్రింద సహాయము పొందగోరు అభ్యర్థులు విధిగా బ్రాహ్మణులై ఉండాలి. ఏదైనా వృత్తి విద్య కోర్సులలో ప్రవేశాన్ని పొందియుండాలి. (ఉద్యోగ అవకాశాలు ఉండే కోర్సులు). అభ్యర్థులు వీలైనంతవరకు గుంటూరు పరిసర ప్రాంతాలలో అడ్మిషన్ పొంది ఉండాలి. ఇందుకొరకు ప్రత్యేకమైన దరఖాస్తును రూపొందించటం జరిగింది.

(త్రిప్పిచూడుము)

ఈ ఆర్థిక సహాయాన్ని అభ్యర్థులు వారు ఉద్యోగాలలో చేరిన తర్వాత తిరిగి చెల్లించవలసి ఉంటుంది. ఈ విధముగా మరల మరికొంత మంది అర్హులకు సహాయము చేసే అవకాశం కలుగుతుంది. అభ్యర్థుల ప్రతిభ/ప్రవర్తనను బట్టి ఈ ఆర్థిక సహాయము కొనసాగించబడుతుంది. అర్హులైన అభ్యర్థులను ఎంపిక చేయటానికి ఏర్పాటు చేసిన కమిటీ వారిదే తుది నిర్ణయము. పేద బ్రాహ్మణ విద్యార్థుల సహాయార్థము ప్రారంభించిన **"శ్రీ విద్యానిధి"** పథకానికి విరివిగా ఆర్థిక విరాళములు అందించి మనలో కొంతమందినైనా పైకి తీసుకురావలనే తపనతో, బ్రాహ్మణ సోదర సోదరీమణులను ప్రార్థిస్తున్నాము. ఈ సంబంధముగా వచ్చిన నిధులను ఉపకారవేతనము కొరకు మాత్రమే వినియోగించబడును.

విరాళములు ఇవ్వదలచిన సహృదయ బ్రాహ్మణ దాతలు **"బ్రాహ్మణ సేవా సంఘము" ఏ.టి. అగ్రహారము, గుంటూరు - 522004 వారి పేరుతో, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఏ.టి.అగ్రహారం శాఖలో గల (పాత ఆంధ్రా బ్యాంక్)** ప్రత్యేక **ఖాతా నెం. 156910100019148, IFSC: UBIN0815691** నేరుగా జమ చేయవచ్చునని తెలియజేయడమైనది. జమచేసిన తరువాత మీ పేరు, అడ్రస్సు, గోత్రం, ఫోన్ నెం. మా కోశాధికారి శ్రీ సుసర్ల వెంకట రమణగారి ఫోన్ నెం. 9290515564 కు వాట్సాప్ ద్వారా తెలియజేసినట్లైతే రశీదు పంపగలవారము. సంఘ నిర్ణయము ప్రకారము రు.10,000/-లు పైబడి చెల్లించిన దాతలకు శాశ్వత సభ్యత్వము ఇవ్వబడుతుంది. దయచేసి మాతో కలిసి మన బ్రాహ్మణ సమాజ వృద్ధికి తోడ్పడగలరు.

**ఉపకార వేతనము గూర్చి సంప్రదించవలసినవారు :**

1. **శ్రీ అంబడిపూడి శ్యామ్‌సుందర్, సెల్ : 9440235340,**
2. **శ్రీ జమ్మలమడక సీతారామాంజనేయ శర్మ, సెల్ : 9491337464**

మంగళం మహత్

ఇట్లు

**పాలక మండలి**

బ్రాహ్మణ సేవా సంఘము

తేది : 25-04-2023

ఏ.టి. అగ్రహారం, గుంటూరు.